తేది : 14-10-2020

# పత్రికా ప్రకటన

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ సెట్ - 2020

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము, గుంటూరు; ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం విశ్వవిద్యాలయం, ఒంగోలు; గుంటూరు మరియు ప్రకాశం జిల్లాలలోని అనుబంధ పీజీ కళాశాలలో ఉన్న పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాలకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన (కోవిడ్ పరిస్థితిలలో విద్యార్థులకు ఆటకం లేకుండా) **ఏఎన్‌యు పీజీ సెట్-2020** కి సంబంధించి ఈ నెల అనగా అక్టోబర్ 10 మరియు 11 వ తేదీలలో పదకొండు పరీక్షా కేంద్రాలలో జరిగిన ప్రవేశపరీక్షల ఫలితాలను ఈ రోజు అనగా అక్టోబర్ 14వ తేదిన ఉదయం 11.30 గంటలకు గౌరవ ఉపకులపతి **ఆచార్య పట్టేటి రాజశేఖర్ గారు** విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గౌరవ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి గారు, రిజిస్ట్రార్ ఆచార్య కె. రోశయ్య గారు, డి.ఓ.ఏ. డైరక్టర్ డాక్టర్ బి. హరిబాబు గారు, డాక్టర్ యమ్.రామిరెడ్డి గారు, డాక్టర్ ఎల్. ఉదయకుమార్ గారు, డాక్టర్ కె. మధుబాబు గారు, డాక్టర్ భట్టు నాగరాజు గారు, డాక్టర్ పి.వి. కృష్ణ గారు, డాక్టర్ జి. చెన్నారెడ్డి గారు, డాక్టర్ జి. అనితగారు, డాక్టర్ యమ్.జగదీష్ నాయక్ గారు, డాక్టర్ కె.సునీత గారు, డాక్టర్ వి.ఉమామహేశ్వరరావు గారు, డాక్టర్ వి.అమరేంద్ర బాబు గారు మరియు డాక్టర్ కె. బాలమురళీకృష్ణ గారు తదితరులు పాల్గొన్నారు.

12 టెస్ట్‌లకు సంబంధించి ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసిన అభ్యర్థులు 9834 కాగా వారిలో 11 టెస్ట్‌లకు గాను 7527 మంది ఉత్తీర్ణులు అయినారు. మిగిలిన టెస్ట్ అనగా ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన 439 మంది అభ్యర్థుల ఫలితాలను వెల్లడించాల్సి ఉన్నది. ఈ అభ్యర్థులు వారి యొక్క స్పోర్ట్స్ మెరిట్ సర్టిఫికేట్స్‌తో పాటుగా ఏఎన్‌యు పీజీ సెట్-2020 హాల్‌టికెట్‌ను జతచేసి డైరక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుకు సంబంధించిన మెయిల్ ఐడి anudoaphyedu@gmail.com కి అక్టోబర్ 18 వ తేదీ లోపు పంపించవలెను.

అభ్యర్థులు వారి యొక్క ర్యాంకు కార్డులను ఈ రోజు అనగా అక్టోబర్ 14వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి అడ్మిషన్స్ కార్యాలయ వెబ్‌సైట్ (www.anudoa.in) ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించబడింది.

**ఏఎన్‌యు పీజీ సెట్-2020** షెడ్యూల్‌కి సంబంధించి ప్రవేశ పరీక్ష నిర్వహించవలసిన రెండు సంవత్సరాల కోర్సులు - యమ్.ఏ. హిందీ, యమ్.ఏ. సంస్కృతం; 4 సంవత్సరాల కోర్సు - బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, 5 సంవత్సరాల కోర్సు - యమ్.ఎస్.సి. నానోటెక్నాలజీ (ఇంటిగ్రేటెడ్) కోర్సు, పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులకు ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20వ తేది వరకు అవకాశం ఉన్నది. ఇంకా ఎవరైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

**ఏఎన్‌యు పీజీ సెట్-2020** కౌన్సిలింగ్ ప్రక్రియ షుమారుగా అక్టోబర్ చివరి వారంలో నిర్వహించడానికి ఏర్పాట్లను పరిశీలిస్తున్నాము. విద్యార్థులు కౌన్సిలింగ్‌కి కావలసిన సర్టిఫికేట్ (ర్యాంక్ కార్డు, హాల్ టికెట్, ఏఎన్‌యు పీజీ సెట్-2020 ధరఖాస్తు, డిగ్రీ ప్రొవిజినల్, డిగ్రీ మూడు సంవత్సరముల మార్కులిస్టులు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, స్టడీ సర్టిఫికేట్‌లు, ఇంటర్మీడియట్, 10వ తరగతి సర్టిఫికేట్లతో పాటు విద్యార్థులు వారి యొక్క కుల ధృవీకరణ పత్రము, ఈ.డబ్ల్యు.ఎస్. ధృవీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం, స్థిర నివాస ధృవీకరణ పత్రములతో కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరుకావల్సి ఉంటుంది. కాబట్టి అభ్యర్థులు కౌన్సిలింగ్‌కి హాజరుకావడానికి కావలసిన ధృవీకరణ పత్రములను సిద్ధం చేసుకోగలరు.

ఇతర వివరములకు అడ్మిషన్స్ కార్యాలయ నంబర్లు 0863-2346138 / 171, 9440258811 / 22 లేదా ఈ మెయిల్ ఐడి : diranuadmissions@gmail.com సంప్రదించవలెను. Visit www.anudoa.in

డైరక్టర్

డి.ఓ.ఏ. ఏ.ఎన్.యు.